

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,15 జులై 2025

8 పేజీలు

## క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్‌కు

# వన్ డిస్ట్రిక్ట్ వన్ అవార్డ్

- ఢిల్లీలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌చే అందుకున్న జిల్లా కలెక్టర్
- ప.గో. జిల్లా లేసు అల్లికదారులకు కలెక్టర్ నాగరాణి అభినందనలు




**న్యూఢిల్లీ/ భీమవరం,సూర్య బ్యూరో :** కేంద్ర ప్రభుత్వ వాణిజ్య పన్నులుపరిశ్రమలమంత్రిత్వశాఖ ఆధ్వర్యం లో సోమవారం న్యూఢిల్లీ ప్రగతి మైదానంలోని భారత్ మండపంలో ఏర్పాటుచేసిన ఓడిఓపి అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని 'నరసపూర్ క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్'కు కేంద్ర వాణిజ్య పన్నులు, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్‌చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 7 ఉత్పత్తుల్లో పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్‌కు ఓడిఓపి అవార్డు లభించింది .ఇప్పటికే "నరసపూర్ క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్"కు గత సంవత్సరం (జిఐ) గుర్తింపుకు ఎంపిక కాబడింది.దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 8జౌళిచేతిఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం లేసుకు భౌగోళిక సూచిక గుర్తింపు లభించింది.కేంద్ర ప్రభుత్వం జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గత ఏడాది నవంబర్ 25న న్యూఢిల్లీలోని హెూటల్ ఒబెరాయ్‌లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని 'నరసపూర్ క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్'కు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ (ఐజి) సర్టిఫికేట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా - తరువాయి 2లో..

## పని చేసే ప్రభుత్వాన్ని

# బలపరచండి

- నాడు రూ. కోటి 50 లక్షలుతో,
నేడు రూ.81లక్షలతో అభివృద్ధి పనులు : మంత్రి నిమ్మల





**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా బలపరచాలని రాష్ట్ర జల వనుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మండలంలోని ఆర్య పేట గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ 2014 -19 లోనే రూ. కోటి 50 లక్షల నిధులతో ఆర్య పేటను అభివృద్ధి చేసిన ఘనత టిడిపికే దక్కిందన్నారు.ఈ ఏడాది సుమారు 81లక్షలతో గ్రామంలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.గత వైసిపి ఐదేళ్ల పాలనలో 20 లక్షలు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు. కనుక ఏప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందో ప్రజలంతా గమనించాలన్నారు. గత వైసిపి - తరువాయి 2లో..



## అర్జీల పరిష్కారంపై జిల్లా ప్రత్యేక దృష్టి సారించాలి

- అధికారులకు జేసీ రాహుల్ కుమార్ ఆదేశం

**భీమవరం,మేజర్‌న్యూస్:** సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తోపాటు డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసి రెడ్డి,కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు,జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 235 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. నర్సాపురం మండలం యర్రంశెట్టి పాలెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కూనపురెడ్డి రెడ్డివీర వెంకట విజయ రంగారావు అర్జీని సమర్పిస్తూ, మొగల్తూరు మండలం - తరువాయి 2లో..

## వచ్చే 4 సంవత్సరాలలో

# యువతకు 20 లక్షలు ఉద్యోగాలు







- ఏలూరు జాబ్ మేళాలో 42 ప్రముఖ కంపెనీల ద్వారా 3,500 పైగా ఉద్యోగాలు
- ఎంపి మహేష్,కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ శివ కిషోర్,ఎమ్మెల్యేలు,జడ్‌పి చైర్ పర్సన్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక సిఆర్ రెడ్డి ఇంజనీరింగు కళాశాల సమావేశ మందిరంలో సోమవారం ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 42 ప్రముఖ కంపెనీలు ద్వారా 3,500 పైగా యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 20లక్షలు ఉద్యోగాలుయువతీ,యువకులు కల్పించుటయే లక్ష్యంగా జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో 42 జాబు మేళాలు నిర్వహించి,2,400 ఉద్యోగాలు కల్పించామని - తరువాయి 2లో..

## కనక్కాయలంక కాజ్.వే పైకి చేరిన వరద



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** భద్రాచలం వద్ద వశిష్ఠ గోదావరి నదికి నీటిమట్టం.పెరిగిన కారణంగా మండలంలోని కనక్కాయలంక కాజ్ వే పైకి వరద చేరింది.అయితే వరద తగ్గు ముఖం పడుతున్న కారణంగా ఎటువంటి ప్రమాదం లేదని అధికారులు చెబుతున్నారు.

# వచ్చే 4 సంవత్సరాలలో యువతకు 20 లక్షలు ఉద్యోగాలు

మొదటిపేజి తరువాయి

అన్నారు.పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ బిజీ షెడ్యూల్ అయినా ఏలూరు పర్యటనకు వచ్చినప్పుడల్లా ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు.ఈ రోజున 42 ప్రముఖ కంపెనీలు ద్వారా 3,500 పైగా ఉద్యోగాలు కల్పించడం శుభపరిణామం అన్నారు.ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు విద్య, ఉపాధి ఉద్యోగ అవకాశాలకు కల్పించుటకు ప్రత్యేక దృష్టి పెట్టిందని అందుకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గంలో ఉద్యోగ మేళాలను నిర్వహిస్తుందని యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని గట్టి హామీ ఇచ్చామని అందుకు అనుగుణంగా ఈ రోజున ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నామని అన్నారు. నేను మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చానని సివిల్ ఇంజనీరు చదివి చిన్న కంపెనీలో రూ.12 వేలు జీతంతో 18 నెలల ఉద్యోగం చేశానని అన్నారు. ఆ అనుభవంతో ఈ రోజున 5 కంపెనీలు గ్రూప్స్‌గా ఏర్పడి 4 వేల కోట్ల టర్నోవర్‌తో వ్యాపారం అభివృద్ధి చేసి ఎంతో మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించామని అన్నారు. పార్లమెంటు సభ్యులు పోటీచేసే అవకాశం వచ్చిందని అందరీ సహకారంతో గెలిచి మరల ప్రజా సేవచేసే భాగ్యం కలిగిందని అన్నారు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మెగా జాబు మేళా యువతీ యువకులు జీవితాల్లో వెలుగులు నింపుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు పరిధిలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఎంపి పుట్టా మహేష్ కుమార్ కృషి అభినందనీయం అన్నారు.ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ గత ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంటు శాఖ ద్వారా నిరుద్యోగ యువతకి ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేక పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో దెందులూరు,పోలవరం ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్,చిర్రి బాలరాజు, ఏపి ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివ ప్రసాదు,జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యన్.జితేంద్రబాబు,సిఆర్ రెడ్డి కళాశాల సెక్రటరీ డా.యం.బి. యస్.వి.ప్రసాదు, కరస్పాండెంటు జాస్తి మల్లిఖార్జునుడు, ప్రిన్సిపాల్ డా.కె.వెంకటేశ్వర రావు,జిల్లా ప్లేస్మెంటు అధికారి కె.ప్రవీణ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కో– ఆర్డినేటర్లు వి.రవిశ్యామ్, కె.రాంబాబు,వి.కిషోర్,కార్తీక్,రామ కృష్ణ,నాగరాజు,రామ కృష్ణ నాయుడు,సురేష్, సత్యనారాయణ, శ్యామ్ భూషణ్,వివిధ కంపెనీల ప్రతినిధులు,వారి టెక్నికల్ బృందం,నిరుద్యోగ యువత వారి కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై

## ఆరా తీసిన ఎమ్మెల్యే బడేటి చంటి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం 5వ డివిజన్ రిక్షా కాలని ప్రాంతంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదా అని ప్రభుత్వాధికారులతో కలిసి ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకున్నారు. పథకాలు ఇంకా అందని వారు ఎవరైనా ఉంటే వెంటనే ఎంఎల్ఏ చంటి అధికారులతో తక్షణమే చర్చించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థ సారథి,ఈడా చైర్మన్ పెద్ది బోయిన శివప్రసాద్,కో – ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాజీ డిప్యూటీ మేయర్ కో– ఆప్షన్ సభ్యులు టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం నాయుడు,మాజీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ ,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, స్థానిక డివిజన్ ఇంచార్జి దాసరి ఆంజనేయులు ,టిడిపి ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు , డివిజన్ ఇంచార్జి దాలి రాజు, క్లస్ట ఇన్చార్జి అమరావతి అశోక్, ప్రభుత్వ అధికారులు, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇంటింటికి బైబుల్ కార్యక్రమంలో

## 150 మందికి పంపిణీ

### – చేసిన ఫాదర్ ఆల్ఫోన్స్ ఎలింగకల్



**అత్తిలి,మేజర్‌న్యూస్:** 'ఇంటింటికి బైబిల్ ' కార్యక్రమంలో భాగంగా అత్తిలిలోని ఆర్.సి.యం చర్చి పరిధిలోని 150 కుటుంబాలకు బైబుళ్లను ఏలూరు ఎన్ ఆర్ పేట లోని శు భోద నిలయం డైరెక్టర్ రెవ. ఫాదర్ ఆల్ఫోన్స్ ఎలింగ్‌కల్ ఈనెల 13వ తేదీ ఆదివారం పంపిణీ చేశారు. డాటర్ ఆఫ్ సెయింట్ ఫ్రాన్సిస్ ది సెయిల్స్ సిస్టర్ల, రెవ. ఫాదర్ చైతన్య ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పలువురు సంఘస్తులు,చిన్నారులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఫాదర్ ఆల్ఫోన్స్ మాట్లాడుతూ ఏలూరు ఆర్ సీఎం పీఠం పరిధిలోని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కలిపి ఇప్పటికీ48వ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో 5వేల కుటుంబాలకు బైబిళ్లు అందజేసినట్లు తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా ఇంటింటికి బైబిల్ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతున్నదని ఫాదర్ ఆల్ఫోన్స్ ఎలింగికల్ వివరించారు.

# అర్జీల పరిష్కారంపై జిల్లా ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటిపేజి తరువాయి

రామన్నపాలెం పంచాయతీలో 2.20 సెంట్లు ఉందని నరసాపురం సబ్ కలెక్టర్ ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చారని, ఆ స్థలం ల్యాండ్ కన్వర్షన్ నందు చూపించడం లేదని, పలు పర్యాయాలు అధికారులకు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. దయచేసి ల్యాండ్ కన్వర్షన్ అడంగల్‌లో చేర్చి న్యాయం చేయాలని కోరారు.పాలకోడేరు మండలం పాలకోడేరుకు చెందిన తొంట రాజమణి అర్జీ సమర్పిస్తూ, తాను తల్లికి వందనం పథకానికి అర్హురాలునని, ఇప్పటివరకు బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ కాలేదన్నారు. పాఠశాలలో అడిగితే ఉచిత సీటులో ఉందని అంటున్నారు. మా పాప భాష్యం లిటిల్ ఛాంప్స్ ఛాన్స్ పాఠశాలలో చదువుకుంటున్నదని ఉచిత సీటులో లేదని,దయచేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.పెనుగొండ మండలం పితానివారిపాలెం గ్రామానికి చెందిన యాంద్ర మోహన్ రావు అర్జీని సమర్పిస్తూ, అనారోగ్య కారణంగా నాకు ఒక కాలు తొలగించారని, సదరం స్లాట్ తీసుకొని సర్టిఫికెట్ తీసుకున్నానన్నారు. తదుపరి తన రెండో కాలు కూడా తొలగించారన్నారు. ప్రస్తుతం ఆరువేల రూపాయల పెన్షన్ తీసుకుంటున్నానని, సదరు వైకల్యమును సదరం సర్టిఫికెట్ తీసుకొనుటకు తిరిగి మరలా స్లాట్ అడగట్లేదని దయచేసి సదరం స్లాట్ రిజిస్టర్ చేయవలసిందిగా కోరుచున్నారు.ఆచంట మండలం ఆచంట గ్రామానికి చెందిన కె.సాల్మన్ రాజు అర్జీ సమర్పిస్తూ తనకు 27 సెంట్లు భూమి ఉందని, సదరు భూమికి సంబంధించిన పాస్ బుక్ కూడా ఉందన్నారు. ఇటీవల సర్వేలో 25 సెంట్లు భూమి మాత్రమే వస్తున్నదని, మిగిలిన రెండు సెంట్లు భూమి కనిపించడం లేదని, దయచేసి సర్వే చేసి తగ్గిన రెండు సెంట్లు భూమిని అప్పగించవలసిందిగా కోరుతున్నారు.ఆచంట గ్రామానికి చెందిన సాధే కిషోర్ అర్జీని సమర్పిస్తూ తన కుమారుడు ఉదయ్ తేజ్ 6వ తరగతి చదవవలసి ఉందని, తాము కూలి పని చేసుకుంటూ జీవనోపాధి జరుపుకుంటున్నామని, కావున తన కుమారుడను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల. ఎల్ బి చర్ల నర్సాపురం నందు చదువుకొనుటకు అనుమతి మంజూరు చేయాలని కోరారు. పాలకొల్లు మండలం పాలకొల్లు 13వ వార్డుకు చెందిన వానపల్లి జె.జి రామ్ సిద్ధార్థ మానసిక వికలాంగ పింఛను మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల ట్రిపునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్‌కు

## వన్ డిస్ట్రిక్ట్ వన్ అవార్డ్

మొదటిపేజి తరువాయి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నర్సాపూర్ లేస్ అల్లికలకు గతసంవత్సరం జిఐ గుర్తింపు రావడం,నేడు వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ కింద అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ గుర్తింపులతో వేలాదిమంది నేత కార్మికులు,కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వగలుగు తామన్నారు. ప్రత్యేక ఉత్పత్తుల ప్రోత్సాహం, మార్కెట్ లింకేజి, బ్రాండింగ్ ప్రమోషన్ లక్ష్యంగా ఇప్పటికే పని చేస్తున్నట్లు తెలిపారు. భారతీయ టెక్స్‌టైల్ పరిశ్రమలో చేతితో నేసిన, చేతితో తయారు చేసిన వస్త్రాలు దేశంలో భౌగోళిక సూచిక నమోదిత ఉత్పత్తుల పట్టికలో అగ్రగామిగా ఉన్నాయని తెలిపారు. దేశంలో జిఐ ట్యాగ్ చేయబడిన హ్యాండ్లూమ్స్, హస్తకళా ఉత్పత్తులు విశేషంగా ఆకట్టుకుంటాయన్నారు. అంతర్జాతీయ గుర్తింపుతో పాటు, రాష్ట్రంలో జిఐ గుర్తింపు పొందిన ఉత్పత్తుల్లో ఒకటిగా మన లేసు ఉత్పత్తులు నిలవడానికి కారణమైన తయారీదారుల కృషి ఫలితంగా ఇప్పుడు మరో అవార్డును ఓడిఓపి క్రింద పొందగలిగామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లేసు తయారీదారులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖామంత్రి ఎస్.సవిత, చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి,రాష్ట్ర వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రి జితిన్ ప్రసాద్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు, ఓడిఓపి అవార్డుకు ఎంపికైన జిల్లాల కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పని చేసే ప్రభుత్వాన్ని బలపరచండి

మొదటిపేజి తరువాయి

పాలనలో అన్నా క్యాంటీన్లను ఎత్తివేసారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి పేద ప్రజల ఆకలి తీరుస్తున్నామన్నారు. ఆర్య పేట గ్రామంలో తల్లికి వందనం ద్వారా270 మందికి అమౌంట్ జమ అయిందన్నారు. ఇక గ్రామంలో 25 మంది మాత్రమే మిగిలి ఉన్నారు. ఇటువంటి వారందరికీ రాష్ట్రవ్యాప్తంగా గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా న్యాయం చేస్తామన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే తనకెంతో అభిమానం అన్నారు. అందుకే ఆర్య పేటలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో శ్రమదానం కూడా చేశానన్నారు. ఈ ప్రాంతంలో అంబేద్కర్ బాబు జగన్ జీవన్ రామ్ విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. సభలో జనసేన మండల అధ్యక్షులు వరబాబు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసే విధంగా రాష్ట్ర మంత్రి నిమ్మల గుర్తింపు తీసుకొచ్చారన్నారు. తొలుత ఆర్య పేట పంచాయితీ పరిధిలోని బలుసు వాడలో జల జీవన్ మిషన్ నిధులు రూ. 41.30 లతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకం పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ – పిఆర్ నిధులు రూ10లక్షలుతో నిర్మించిన ఇంటర్నల్ సిసి రోడ్లు ప్రారంభించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూప్ 10 లక్షలతో నిర్మించిన డ్రయిన్స్‌కు ప్రారంభోత్సవం చేశారు. జె. జె.ఎంఆర్ డ బ్ల్యూఎస్ నిధులురూ. 10.20 లక్షలతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామఆర్యపేట గ్రామ సర్పంచ్ జ్ఞానమని,టిడిపి నాయకులు బోనం నాని,రుద్రరాజు సత్యనారాయణ రాజు, బొప్పన హరి కిషోర్, పీతల శ్రీనివాస్,శశి రాజు, దొంగ కుమార్ తదితర నాయకులుకార్యకర్తలు అభిమానులు మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీ ఫొటో జర్నలిస్టుల యూనియన్ జాయింట్ సెక్రటరీగా రియాజ్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సాక్షి దినపత్రిక ఉమ్మడి పశ్చిమ గోదావరి ఫొటోగ్రాఫర్ రియాజ్ ఆదివారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఏపీ ఫొటో జర్నలిస్టుల యూనియన్ (ఎపియు డబ్ల్యూజె అనుబంధ సంఘం) రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం ఇప్పించండి మహాప్రభో



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** కుక్కునూరు మండలంలో కొన్ని గ్రామాలు పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపునకు గురవుతున్నాయి అందులో కుక్కునూరు గ్రామం కూడా ఒకటి ఆ గ్రామం పెద్ద గ్రామం కావడంతో ఆ గ్రామాన్ని నాలుగు భాగాలుగా ఏ.బి.సి.డిగా అప్పటి అధికారులు విభజించడం జరిగింది అందులో ఏ బ్లాక్‌ను 41 కాంటూర్లో కి మిగిలిన బి. సీ.డి ఈ బ్లాక్‌లను 45 కాంటుల్లో కలపడం జరిగింది అయితే సాధారణంగా జూన్ జూలై ఆగస్టులో వచ్చే వరదలకు బి బ్లాక్‌లో ఉన్న ఇల్లులు కూడా మునిగిపోతు న్నాయి ఏ బ్లాక్ పక్కనే ఉన్న బి బ్లాకు నిర్వాసితుడు దాసరి అప్పారావు తండ్రి వెంకన్న అనే నిర్వాసితుడు మా ఇంటిని ఏ బ్లాక్‌లో( 41 కాంటూరు) కలిపి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని గత కొన్ని సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ తిరుగుతూ ఉన్నాడు ఆ నిర్వాసితుడు వారి సమస్యని కుక్కునూరు తాసిల్దారుకి సమర్పించుకోగా వారి సమస్యని జిల్లా కలెక్టర్‌కి కూడా పంపించడం జరిగింది.అక్కడి నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో అప్పారావు జిల్లా కలెక్టర్‌కి కూడా స్పందనలో దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది కలెక్టర్ కార్యాలయం నుంచి మీ సమస్యను ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌కి ఎంక్వయిరీకి నిమిత్తం పంపించడం జరిగిందని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు కాలం గడుస్తున్న ఇప్పటివరకు వారు స్పందించలేదని ఇప్పటికైనా ఇరిగేషన్ వారు స్పందించి నాకు న్యాయం చేయాలని బాధితుడు వాపోతున్నాడు.

# వడాలి పిఏసిఎస్ అధ్యక్షునిగా అనగాని గంగాధరరావు ఏకగ్రీవం



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి మండలం వడాలి పిఏసిఎస్ అధ్యక్షునిగా అనగాని గంగాధరరావు ఏకగ్రీవంగా త్రీ మెన్ కమిటీ ఎన్నుకుంది. సభ్యులుగా మరడాని సత్యనారాయణ , మందపాటి గంగరాజును ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,పెద్దగొన్నూరు డిసి వైస్ చైర్మన్ కట్టా కోటయ్య,డిసి సభ్యులు మారగాని శంకర్రావు,బుద్ధా కాళీ వరప్రసాద్ , పాల కేంద్రం చైర్మన్ ఈడే బాబూజీ , కార్యదర్శి మరీదు బాలదాసు , రైతులు ,బ్యాంకు సభ్యులు పాల్గొన్నారు.

# మహిళ జడ్పీ చైర్ పర్సన్‌పై దాడి అమానుషం

**– ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ**



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా జెడ్పి చైర్ పర్సన్ ఉప్పాల హారిక పై దాడి అమానుషమని ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ఇటీవల హారికపై జరిగిన దాడిని ఖండిస్తూ ఆమె నివాస గృహానికి వెళ్లి ఎంపీపీ,జడ్పిటిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు.ఈ ప్రభుత్వం దాడుల ప్రభుత్వమని మహిళలు స్వేచ్ఛగా సంచరించే పరిస్థితి లేదన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ,వైస్ ఎంపీపీ రాచూరి రాధ ,మాజీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య , ఈడే వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు !

**– వైసిపి నాయకుడు సిఏ బివి రావు వెల్లడి**



**కైకలూరు,మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక వెళుతున్న కారు అడ్డగించి దౌర్జన్యానికి పాల్పడిన టీడీపీ,జనసేన రౌడీ మూకల దాడి చేయటం చాలా హేయమైన చర్య.. ఉన్నతమైన స్థానంలో ఉన్న ఒక ప్రజాప్రతినిధి బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా ప్రతినిధికి కూటమి ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయిందని కైకలూరు వైసిపి నాయకుడు సిఏ బివి రావు ధ్వజమెత్తారు. ఒక మహిళ అని చూడకుండా ఆమెపై దాడి చేస్తే ఇక సాధారణ మహిళల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని, మహిళలకు రక్షణ ఇవ్వలేని ఈ కూటమి ప్రభుత్వం ఎందుకు అని ప్రశ్నించారు.బీసీ సామాజిక వర్గాల తరపున ఈ చర్యను ఖండిస్తూ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిచ్చినారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో బీసీ మహిళకు అధికారం ఇస్తే చంద్ర బాబు బీసీ మహిళల మీద దాడి చేయిస్తున్నాడు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు రక్షణ కరువు ?కూటమి పార్టీ మహిళా నాయకులు హత్యలు చేసి పక్క రాష్టాల్లో శవాలు పారేస్తున్నారు. మన రాష్ట్ర పరువు పక్క రాష్ట్రాల్లో తీస్తున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పి రౌడీ రాజ్యం నడుస్తుందని మండిపడ్డారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రిడ్జ్ టు బ్రిలియంట్స్ కోర్స్ ప్రారంభం




**కైకలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత సర్టిఫికెట్స్ కోర్స్ ప్రారంభించనున్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉచితంగా బ్రిడ్జ్ టు బ్రిలియంట్స్ సర్టిఫికెట్ కోర్స్ అందించనున్నారని కళాశాల ప్రిన్సిపల్ వై శ్రీలత తెలియజేశారు.ఈ కోర్సులు జులై 16 నుండి 31 వరకు 2 వారాలు కొనసాగుతుందన్నారు. ఈ కోర్సులు ద్వారా విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు ఈ కోర్స్ ప్రత్యేకతలు ఆంగ్ల భాష నైపుణ్యాలపై శిక్షణ గణితం పై అన లైట్ కల్ స్కిల్స్ అభివృద్ధి కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకుని విద్యార్థులు మెరుగైన ఉద్యోగ అవకాశాలతో పాటు ఉన్న విద్యాభ్యాసం కొరకు ప్రాథమిక పరిజ్ఞానం కూడా కలుగుతుందన్నారు. కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ కూడా అందజేయనున్నారు. కైకలూరు ప్రాంతంలోని ఇంటర్ పాసైన అన్ని గ్రూపుల విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆసక్తి గలవారు తగిన వివరాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు.ఈ కోర్స్ ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగుతుందని కోర్సులో చేరే విద్యార్థులు నేరుగా 16వ తేదీ నుండి కళాశాలకు హాజరు కావచ్చునని కోరారు. ఈ కార్యక్రమంలో అడపా కేదరి తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఏఈ రమణరాజుకు అభినందనలు తెలిపిన చిన్న వెంకన్న స్వామీజీ



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల క్షేత్రాన్ని శ్రీమహాలక్ష్మి సమేత చిన్న వేంకన్న స్వామి వారి పీఠం (గాడాల క్షేత్ర) పీఠాధిపతి శ్రీమాన్ చిన్నవెంకన్నబాబు స్వామీజీ సోమవారం సందర్శించారు. స్వామి వారి దర్శనానంతరం ఇటీవలే దేవాదాయశాఖ ద్వారకా తిరుమల దేవస్థానం ఏ.ఈ.ఓగా పదోన్నతి పొందిన అయినంపూడి రమణరాజుని ప్రత్యేకంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, సమాజంలో సేవాభావం కలిగి, ప్రజల శ్రేయస్సు కోసం నిస్వార్థంగా కృషి చేయడం నిజమైన భక్తి మార్గమన్నారు. ఇదే బాటలో భక్తి భావంతో నడిచే రమణరాజు అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని స్వామీజీ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గాడాల ఆలయ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు, ఆధ్యాత్మికవేత్త, ట్రస్ట్ సభ్యులు జీ.వీ.వీ.ప్రసాద్ పాల్గొన్నారు.

## జమ్ము తొలగించి ఆరోగ్యాన్ని కాపాడండి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం పెనుమంట్ర గ్రామంలో పెద్దచెరువుగట్టు ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న పంట పొలాల్లో విపరీతంగా పెరిగిన జమ్ము అనే తూటు మొక్కల వల్ల పెక్కు సమస్య లతో ఆ ప్రాంత వాసులు ఇబ్బంది పడుతున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలనుండి పంటలు పండించకపోవడం వల్ల అక్కడ ఉన్న పంట పొలాల్లో జమ్ము విపరీతంగా పెరిగిందని అన్నారు. ఇక్కడ జమ్ము పెరగడంతో దుమ్ము, ధూళి, పీచు లాంటివి ఎగిరి స్థానిక ఇళ్లల్లోకి వస్తున్నాయని, దాని కారణంగా ఇండ్లను ఎంత శుభ్రం చేసిన చేయనట్టుగానే కనిపిస్తున్నాయని అన్నారు.అంతే కాక, తినే ఆహార పదార్థాల్లో జమ్ము ధూళి రేఖలు పడుతున్నాయని, దోమలు,ఈగలు, ఇతర కీటకాలు విపరీతంగా వస్తున్నాయని, చిన్నపిల్లలకు, వృద్ధులకు దోమలు, కీటకాలు కుట్టడం వల్ల అనారోగ్యం పాలు అవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కావున వెంటనే పంచాయతీ అధికారులు ఆ జమ్మును తొలగించి స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మార్వో సుబ్బారావును పరామర్శించిన టిడిపి నాయకులు



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** మండలం రెవెన్యూ అధికారి సుబ్బారావు తండ్రి ఇటీవలే చికిత్స పొందుతూ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆయన స్వగృహం నందు పరామర్శించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు,రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బా రాము, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, ఇమ్మడి రత్నజి,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి





**– నిర్లక్ష్యానికి తావులేదు : జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**

**ఏలూరు జూలై 14**: ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పిజిఆర్ఎస్) లో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజల నుండి 389 అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన వారిలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి,డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్ . విజయ రాజు, జెడ్పి సీఈవో శ్రీహరి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎమ్. ముక్కంటి, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె భాస్కర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

– అందిన అర్జీలలో కొన్ని –పెదవేగి మండలం బాపిరాజుగూడెం కు చెందిన చోదిమెళ్ల సుహాసిని అర్జీని ఇస్తూ తమపొలం వేరే వారి పేరు మీద ఆన్ లైన్ లో ఉందని , అయితే అడంగల్, పట్టాదారు పాస్ పుస్తకం కూడా, తాము కలిగివున్నామని,ఈ విషయాన్ని పరిశీలించి తమ పేరుపై ఆన్ లైన్ లో నమోదు అయ్యేలా చూడాలని కోరారు. ఉంగుటూరు మండలం చేబ్రోలు కు చెందిన దొంగ నరసింహ వీరాంజనేయులు అర్జినిస్తూ రేషన్ కార్డులో తొలగించిన తన పేరు తిరిగిన మోదు చేయాలని కోరారు. ఏలూరు కొమడవోలుకు చెందిన బంటుపల్లి చంటమ్మ అర్జీని ఇస్తూ తమకు ఇళ్ల స్థలం ఉందని, ఇల్లు నిర్మించుకునేందుకు రుణం మంజూరు చేయాలని కోరారు. ఏలూరు హనుమాన్ నగర్ కు చెందిన గొల్లపల్లి వెంకటరమణ అర్జీనీస్తూ తమ భూమిని చేపల చెరువుకు ఇచ్చామని అయితే 2018 నుండి లీజు ఇవ్వటం లేదని పైగా తమ కుటుంబంపై దౌర్జన్యం చేస్తున్నారని ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ముసునూరు మండలం గోపవరానికి చెందిన గురజాల వెంకటేశ్వరరావు అర్జీని ఇస్తూ తమకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్



**కుక్కునూరు,మేజర్ న్యూస్:** మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత వేధిస్తుండటంతో పిల్లలకు విద్యా బోధన లేక భవిష్యత్తు అంధకారంలో నెలకొందని సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య స్పష్టం చేశారు. సోమవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పలు పాఠశాలల్లో టీచర్ల బదిలీల పక్రియ జరిగి నెలలు కావస్తున్నా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో విద్యాశాఖ మొద్దునిద్రలో ఉందని ఆయన విమర్శించారు.గతంలో ఎప్పుడు కూడా పాఠశాలల్లో టీచర్ల కొరత లేదని ఆయన ఆరోపించారు. నెల రోజుల నుంచి టీచర్లు లేకపోవడంతో పిల్లల చదువులు అగమ్యగోచరంగా మారాయని అన్నారు.దీంతో పిల్లల తల్లిదండ్రులు తీవ్ర అందోళన చెందుతున్నారన్నారు.కాగా పలు పాఠశాలల్లో టీచర్లు లేకపోవడంతో విద్యాబోధన కుంటిపడిందని పేర్కొన్నారు. కనీసం పలు తరగతులకు సిలబస్ కూడా ప్రారంభం కాలేదని తెలిపారు .అంతేకాకుండా ఏళ్ల తరబడి ఎంఈఓ పోస్టు ఇంచార్జి అధికారితో కొనసాగుతుందని అన్నారు.కుక్కునూరు మండల వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 78 టీచర్ల పోస్టులతో పాటు రెగ్యులర్ ఎంఈఓ పోస్టును నియామకం తక్షణమే చేపట్టాలని విద్యాశాఖను లక్ష్మయ్య డిమాండ్ చేశారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కుక్కునూరు ఎమ్మార్వో రమేశ్ బాబుకి అందజేశారు.కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కురాకుల. బాబూరావు,రవ్వా. ఉంగా, రవ్వా. భీమా తదితరులు పాల్గొన్నారు.

# ట్రేస్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో 102 మందికి నోట్ పుస్తకాలు పంపిణీ



**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ దిడ్ల యాంజిలో సహకారంతో వైఎస్ఆర్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాల లో చదివే 102 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దిడ్ల యాంజిలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం ఉచిత నోట్ పుస్తకాలు అందిస్తు న్నామని, పేద విద్యార్థులు అందరూ క్రమం తప్పకుండా బడికి వచ్చి, ఉన్నత చదువులు చదివి, ఉన్నత విద్యావంతులై, ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. తద్వారా పేదరికంలో ఉన్న కుటుంబాలు, దిగువ స్థాయిలో ఉన్న కుటుంబాలు, అభివృద్ధి చెందుతాయని, తెలియజేశారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు, ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జిజేఏ స్టీవెన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాల నుండి ఉచిత నోట్ బుక్స్ దిడ్ల యాంజిలో అందిస్తున్నారని వివరించారు. అదేవిధంగా వైయస్సార్ నగర్ పరిధిలో ఉన్నత పాఠశాల,కాలేజీలు చదివే విద్యార్థినీ విద్యార్థులకు ట్రేస్ ఇండియా సంస్థ అంద చేసిందని తెలిపారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు, విద్యార్థులు కూర్చోవడానికి డెస్కులు, ప్రహరీ గోడ, వాల్ రైటింగ్స్, గ్రౌండ్ పూడిక, గచ్చు చేయించడం వంటి కార్యక్రమాలు యాంజిలో నిర్వహిస్తున్నారని స్టీవెన్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం పి లక్ష్మి, జరీనా టీచర్, కిరణ్ కుమారి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహమేరా జీవితం స్నేహ మేరా శాశ్వతం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** స్నేహమేరా జీవితం స్నేహ మేర శాశ్వతం అని మార్టేరు పెదవీధిలో ఉంటున్న కేశవదాసుపాలెం హైస్కూల్ పూర్వపు విద్యార్థి ఉండపల్లి నాగ భూషణం మాట్లాడుతు తన పదవతరగతి మిత్రుడు కొండ రాజేష్ వాళ్ళ అమ్మాయి రజస్వల వేడుకకు 14 మంది మిత్రులు హైదరాబాద్ వెళ్లి ఆశీర్వదించారు. ఈరోజు సొంత కుటుంబాల్లో ఫంక్షన్ లకు హాజరు కావడం లేదని, అటువంటిది మిత్రుల కోసం వెళ్ళటం బంధాలకు అనుబంధాలకు ప్రతీక అన్నారు. నేటి సమాజంలో మానవ సంబంధాలు అంతరించిపోతున్న తరుణంలో గర్వించదగిన విషయంఅన్నారు. నమ్మిన మిత్రులందరికీ రాను ప్రాణం అయ్యిన ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఫ్యామిలీతో హాజరు అవ్వారు.

## నేడు రేలంగిలో సూపరిపాలనలో తొలి అడుగు

**ఇరగవరం మేజర్ న్యూస్ :** మండలంలోని రేలంగిలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఈ నెల 15వ తేదీ మంగళవారం ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు. ఉదయం 10.30గంటలకు జరిగే ఈ కార్యక్రమంనకు తణుకు శాసన సభ్యులు అరిమిల్లి రాధా కృష్ణ పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరు తప్పగా హాజరు కావాలని చెప్పారు.

## అగ్ని బాధితురాలికి సహాయం



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన మేరి అనే ఆశా వర్కర్ కు చెందిన తాటాకు ఇల్లు ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో కాలిపోయింది.ఆమె కుటుంబానికి ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వంట సామాగ్రి,సింగిల్ మంచం, 25 కేజీల బియ్యం,గ్యాస్ స్టవ్ నిత్యవ సర వస్తువులు అందజేశారు. అలాగే వేలేరుపాడు ప్రభుత్వ వైద్యశాల వైద్యురాలు డాక్టర్ అగాతా,సిబ్బంది కలిసి 20 500 రు.ల నగదు సహాయం చేశారు. రుద్రంకోట గ్రామానికి చెందిన పలివెల రాజు 1000 రు. ల నగదు కిరాణా సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూసమ్ వేంకటేశ్వర రావు,కూరం ప్రసాద్,సున్నం శ్రీరాములు దొర,ఉషారాణి, తభిత తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌కు ఘన సత్కారం



**యలమంచిలి,మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి మండల యూత్ అధ్యక్షులుగా పులి వెంకట సుబ్రహ్మణ్యం నియమితులైన సందర్భంగా మండలంలోని కనకాయలంక గ్రామంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వైసిపి నేత గొల్లపల్లి శ్రీనివాసరావును యూత్ నాయకులు మర్యాదపూర్వకంగాఅలిసి దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలను అనుసరించి సత్ప్రవర్తన గలిగి పార్టీ పటిష్టత కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో మండల దివ్యాంగుల విభాగం అధ్యక్షులు లంక కిషోర్,దిద్దే ప్రభాకరరావు, చింద్రపు గణపతి,ఎన్నా బత్తుల సుధీర్,నెల్లి స్వామి చిల్లే సురేంద్ర బాబు గుడిసె అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల తలరాత మారుస్తున్న చంద్రబాబు

**– మానవత్వంతో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం**
**– 54 మందికి రూ.50 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి 'నిమ్మల'**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల తలరాతను ముఖ్యమంత్రి చంద్రబాబు మారుస్తున్నారని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు కార్యాలయంలో నియోజకవర్గంలో పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన 54మందికి ముఖ్యమంత్రి సహాయనిధిగా 50 లక్షల రూపాయల చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుందని పేదలు వైద్యం కోసం చేసిన అప్పుల ఇబ్బందులు లేకుండా ఉండకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో వారం వారం అరకోటికి పైగా అందిస్తున్నట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో అరాకోరా మాత్రమే అందజేసే వారిని నేడు దర్జా చేసుకున్న ప్రతి ఒక్కరికి అందిస్తున్నామ న్నారు. ప్రభుత్వం నుంచి వైద్య సాయం పొందిన ప్రతి ఒక్కరూ తమకు జరిగిన ఉపకారాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేసేలా ప్రచారం చేయాలన్నారు. ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా సూపర్ సిక్స్ హామీలన్నిటిని నెరవేర్చమన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ఎప్పుడు మర్చిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు పట్టణ అధ్యక్షుడు జీవీ పొట్నూరు శ్రీనివాస్ మండాది అవినాష్ జగ్రత్ రాంబాబు మల్లంపల్లి పకీర్ బాబు త్స వటపల్లి నాగబాబు కావు కోడి విజయభాస్కర్ పాముల రజిని పిల్లపుడు అయ్యప్ప నాయుడు ఇంటి శ్రీరాములు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు మామిడిశెట్టి పెద్దిరాజు బోనంనాని తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు చెప్పండి





**– టిడిపి శ్రేణులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన**
**– సుదీర్ఘకాలం చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యం**

**భీమడోలు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత తెలుగుదేశం పార్టీ శ్రేణులపై ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా భీమడోలులో సోమవారం సాయంత్రం జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి ఎంపి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ఎంపీ పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాల వల్ల ఆయా వర్గాల ప్రజలకు కలిగే ప్రయోజనాలను ఎంపీ వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరు గురించి వివరాలు తెలుసుకున్న ఎంపీ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు జరిగిన సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని ఎంపీ తెలిపారు. తాను ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉంగుటూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఎంపీ వివరించారు. 'సుపరిపాలంలో తొలి అడుగు' కార్యక్రమానికి హాజరైన ఆయనకు భీమడోలు వాసులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.

మహిళలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు వీర తిలకం దిద్ది, హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకాశపు స్వామి, పుప్పాల సురేష్, గన్ని నాగ గోపాలరావు, శేషగిరి, పి.వెంకటేష్ బాబు, వీర వెంకట సత్యనారాయణ, డి.ప్రసాద్, పుల్లయ్య, గన్ని భరత్, పుప్పాల హరీష్, ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న సేవలో ఎంపీ పుట్టా మహేష్

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయాని పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ సోమవారం సందర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు, పండితులు తూర్పు గోపురము వద్ద ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికాగా ప్రదక్షిణాలు అనంతరం ఆయన స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాలను సమర్పించారు. ఆలయ పౌండర్ ట్రస్ట్ నివృత్తరావు, ఈవో సత్యనారాయణ మూర్తి స్వామివారి జ్ఞాపకను అందించారు. ఈ క్రమంలో ఆలయ అధికారులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## చుండూరు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 13 మందికి కృత్రిమ కాళ్ళు అందజేత



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** చుండూరు కోటయ్య,రామశేషమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్ధిక సహకారముతో మండలంలోని తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పదమూడు మందికి పదిహేను కృత్రిమ కాళ్ళను అమర్చినట్లు హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు ఏడు వందల ఇరవై తొమ్మిది కృత్రిమ కాళ్ళు అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భముగా ట్రస్ట్ ముఖ్య బాధ్యులు చుండూరి మధుసూదనరావు మాట్లాడుతూ కృత్రిమ కాళ్ళు పొందుకున్న దివ్యాంగ బాలబాలికలు విద్యను కొనసాగించడం,వయోజనులు స్వశక్తి మంతులుగా ఎదగడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమములో హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి,ఫెసిలిటీస్ డైరెక్టర్ టి.భాస్కర్, ప్రముఖ సంఘ సేవకులు చుండూరు బుజ్జమ్మ, గవిర్నేని పద్మ, వీరపనేని రామారావు, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథ పఠనం విజ్ఞాన దాయకం

**– రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ**



**పెనుగొండ,మేజర్ న్యూస్:** రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ ఆచంటలో జరుగుతున్న మహా రుద్రయాగానికి హాజరయ్యారు. వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి యాగశాలకు తీసుకువెళ్ళారు. ఎం పి. కాసేపు అక్కడ ఉండి, వేదిక వద్దకు వచ్చారు. పండితులు వేద ఆశీర్వచనం చేసారు. తర్వాత ప్రముఖ రచయిత ఎం ఆర్ వి సత్యనారాయణ మూర్తి, రచించిన 'తుమ్మెదా ఓ తుమ్మెదా' కథల పుస్తకాన్ని రాజ్య సభ సభ్యులు సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'గ్రంథ పఠనం విజ్ఞాన దాయకమని, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని 'అన్నారు. అనేక పుస్తకాలు రాసిన రచయిత ఎమ్మార్వీని, ఆయన అభినందిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు దేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ,పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## నిరసన ఉద్యమం నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందన



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మండలంలోని ఎల్ ఈ ప్రాధమిక పాఠశాల విద్యార్థుల విలీనం పట్ల గత కొన్ని వారాలుగా జరుగుతున్న నిరసన ఉద్యమం నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం స్థానిక ఎల్ ఈ పాఠశాలను డివైఈఓ డి. మురళీ సత్యనారాయణ బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు స్థానిక పేరెంట్స్‌ను, సర్పంచ్‌ను కలిసి, సమస్య గురించి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక ఎంఈఓ యండమూరి లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు. మా పాఠశాల లోని 3,4,5 తరగతులకు చెందిన పిల్లలు ఇక్కడ చదువు కునేలా ఆదేశాలు ఇవ్వాలని స్థానికులు కోరారు.

# పొలం విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**– వైఎస్ పాలెం మాజీ సర్పంచ్ కూనప రెడ్డి**



**భీమవరం,నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని వైయస్ పాలెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కూనపరెడ్డి వీర వెంకట విజయ రంగారావు మొగల్తూరు మండలంలోని రామన్నపాలెం ఆర్ ఎస్ నెంబర్ 6.26 బైటుటి రెండు ఎకరాల 20 సెంట్లు ల్యాండ్ కన్వర్షన్ 2017,16లో మాభూమి ల్యాండ్ కన్వర్షన్‌లో లేదని, అడంగల్‌లో వ్యవసాయ భూమిగా చూపిస్తుందని గత ఏడు నెలలుగా పలు పర్యాయాలు జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ,తాసిల్దార్లకు ఫిర్యాదు చేశారు. ఈ సంవత్సరం ఏప్రిల్ ఏడవ తేదీన జిల్లా కలెక్టర్ కు ప్రజా వానిలో ఫిర్యాదు కూడా చేశారు. ఈ ఫిర్యాదును తన అనుమతి లేకుండా ఈ సంవత్సరం జూన్ 21వ తేదీని 75 రోజుల కాల పరిమితిగా నిర్దేశించిన ఈ విషయంపై ఫిర్యాదు దారిని ఫోన్ నెంబర్ కు వాట్సప్ ద్వారా ఎటువంటి సమాచారం లేకుండా తన ఫోటో పెట్టి క్లోజ్ చేసేనట్లు రంగారావు తెలిపారు. ఈ విషయమై సోమవారం తిరిగి భీమవరం స్పందన కార్యక్రమంలో సహాయ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనకు టోకెన్ నెంబర్ మూడు కేటాయించడం ద్వారా జిల్లా కలెక్టర్‌కు మరోసారి నేను అందజేసిన ఫిర్యాదును పరిశీలించి ఇప్పటికైనా తగు న్యాయం చేకూర్చవల సిందిగా రంగారావు కోరారు.

# మహిళలకు రక్షణ కల్పించాలి

**– హైకోర్టు న్యాయవాది,వైసిపి రాష్ట్ర నేత కర్రి జయ సరిత**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి వెళు తున్న కృష్ణాజిల్లా. అవనిగడ్డ జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికపై జరిగిన దాడిని ఖండించిన రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా జయ సరిత.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అ దికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలపై రోజు రోజుకు దాడులు పెచ్చరిల్లు పోతున్నాయని,దీనికిభాధ్యత ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు వహించాలని, ఇలాంటి.దాడులు మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని,దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని, జయసరిత వైఎస్‌ఆర్‌సీపీ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# పోటెత్తిన భక్తులు - ఏడు వారాల ప్రదక్షిణలు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ఏడు సోమ వారాల మొక్కుబడి తీర్చుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలుతో స్వామికి పూజలు చేశారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు సేవించారు,దేవస్థానం అన్నీ ఏర్పాట్లు చేసిన ఈవో ముచర్ల శ్రీనివాస్ సిబ్బ ంది,పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు,

# ట్రాన్స్ఫార్మర్‌ను తొలగించండి



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** ఒరిగియున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాద భరితంగా ఉందని చుట్టు ప్రక్కల నివసించే స్థానికులు అంటున్నారు. కొయ్యలగూడెం మండలంలో రూరల్ పశు వైద్యశాల నందు ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ క్రింద ఉన్న భూమి దిగువకు కృంగి మరియు ఒక వైపునకు ఒరిగి పడిపోయే స్థాయిలో ఉండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పైగా అదే మార్గం నుండి ఆఫీసులకు అధికారులు, కాలినడకన వెళ్లే ప్రజలు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు ప్రజలకు విద్యుత్ వైర్లు తగిలి ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉన్నందున విద్యుత్ ట్రాన్సా ర్మర్ అక్కడ నుండి మరొక చోటికి మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలను తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

# మొగల్తూరు మండలంలో సుపరిపాలన తొలి అడుగు



**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** మండలంలోని జగన్నాథపురం, దార తిప్ప గ్రామాల్లో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామరాజు గ్రామ ప్రజలతో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ లక్ష్యాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. స్థానిక సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను గ్రామంలో తీసుకువచ్చే విధంగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జోగి రాధాకృష్ణన్,నడింపల్లి శ్యామ్ కుమార్ రాజు,జక్కంశెట్టి బాలాజీ, ఇందుకూరి శ్రీనివాసరాజు, ఇందుకూరి గాంధీ రాజు, నాగిడి రాంబాబు దొంగ నారాయణ మూర్తి,దొంగ నారాయణరావు,జక్కం చిరు పవన్,కడలి శ్రీను,వేగేశ్న వెంకట రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర పౌర సరఫరాలు, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఈ నెల 15వ తేదీన ఏలూరు జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 15వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ నుండి బయలుదేరి,10.30 ని.లకు ఏలూరు చేరుకుంటారు. ఉదయం 10. 30 ని.ల నుండి మధ్యాహ్నం 1.30 ని.ల వరకు ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో జిల్లా విజన్ యక్షన్ ప్లాన్ పై అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం పీ4 కార్యక్రమం పై అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు ఏలూరు నుండి బయలుదేరి, 3.15 ని.లకు చొదిమెళ్ళ గ్రామం చేరుకొని మెగా ఆయిల్ పామ్ తోటలను పరిశీలిస్తారు.అనంతరం పశు సంవర్ధక శాఖచే ఏర్పాటుచేయబడిన వైద్య శిబిరాన్ని పరిశీలిస్తారు.

# రూ.15 లక్షలతో 3 అభివృద్ధి పనులు పూర్తి

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మండలంలోని నెగ్గిపూడి పంచాయతీ పరిధిలో 15 లక్షల రూపాయల వ్యయంతో మూడు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి, ఉప సర్పంచ్ అల్లం సాయిరెడ్డి, గ్రేడ్ 1 కార్యదర్శి గుత్తికొండ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ మేరకు 5 లక్షల 10 వేలతో చించినాడ కాల్వ గట్టులో 5 చోట్ల రేవుల నిర్మాణం చేసినట్లు తెలిపారు, వనంపల్లిలో ఒకచోట 5 లక్షలతో డ్రైను, మరోచోట 5 లక్షలతో సి సి రోడ్డు, డ్రైను నిర్మాణం జరిగిందన్నారు.మండల పరిషత్ ఇచ్చిన అభివృద్ధి నిధులు 5 లక్షల రూపాయలతో గ్రామంలోని 1వ వార్డులో సిసి డ్రైన్ నిర్మాణం చేస్తామని,15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాగానే పెండింగ్‌లో ఉన్న కొన్ని అభివృద్ధి పనులు చేపడతామని వారు పేర్కొన్నారు.

# అసైన్డ్ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

**: ఎమ్మెల్యే 'మద్దిపాటి'**



ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్: మండలంలోని కొమ్మర గ్రామస్తులు ద్వారా శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజుకు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కొమర గ్రామంలో అసైన్డ్ భూములను కొంతమంది వ్యక్తులు ఆ గ్రామంలో ఉన్న వివిధ వ్యక్తులకు తారుమారు చేస్తున్నారని ఫిర్యాదులు పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మద్దిపాటి ఏలూరు కలెక్టర్‌కు లిఖితపూర్వక లేఖను పంపారు. ద్వారకాతిరుమల మండలం కొమ్మర గ్రామంలోఎవరైతే ఇలాంటి అసైన్డ్ భూముల తారుమారు వ్యవహారాలకు పాల్పడుతున్నారో,

దానిపైన పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులను చట్టప్రకారం శిక్షించాలని అలాంటి వ్యవహారాలకు పాల్పడేవారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే మద్ది పాటి వెంకటరాజు కలెక్టర్ ను కోరారు.

# పాఠశాల విద్యార్థులకు నూతన వస్త్రాల బహుకరణ



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పంది గుంట లోగల మండల పరిషత్. ప్రాథమిక పాఠశాలకు బాలీవుడ్ రెడీమేడ్ షాప్ అధిపతి బొండాడ భాస్కర్ , కేశిరాజు కృష్ణ మాస్టారు ద్వారా ఈ పాఠశాల నందు విద్యను అభ్యసిస్తున్న 16 మంది విద్యార్థులకు నూతన వస్త్రాలు బహుకరించారు.

వారికి పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రులు, విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలకు ఆధార్ నమోదు

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**మండలం లోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఈ నెల 15 నుండి చిన్న పిల్లలకు ఆధార్ నమోదు కోసం మొబైల్ ఆధార్ క్యాంపులు జరుగుతాయని ఎంపీడీఓ ఎం. ఎస్. ప్రభాకర రావు సోమవారం ఇక్కడ తెలిపారు.ఈ మేరకుఈ నెల15నుండి 18 వరకు తొలివిడత,22 నుండి 25 వరకు రెండో విడత క్యాంపులు ఉంటాయన్నారు.

ఈ సమాచారం అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో కార్యకర్తలు ప్రచారం చేసి, చిన్న పిల్లలు అందరి యొక్క ఆధార్ నమోదు పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# భీమవరం మార్కెట్ యార్డ్ విషయంలో ఎస్టీలకు అన్యాయం

**– ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న**



**భీమవరం, నర్సాపురం, మేజర్ న్యూస్ :** ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్ పదవులను రిజర్వేషన్లు కేటాయిస్తూ ఈ 8వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ జీవో ఎమ్మెస్ నెంబర్ 77 ఇవ్వటం జరిగింది.ఆ జీవోలో భీమవరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టి మహిళకు కేటాయించడం జరిగింది. మరుసటి రోజు అదే భీమవరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఓసి మహిళకు మార్చడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్నజిల్లా గిరిజన సంఘాలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన సంఘాల నాయకులు సాల శ్రీను ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్పెంద్ర వీరన్నపాల్గొని మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మొదట భీమవరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టి మహిళకు కేటాయించి,తదుపరి రోజు ఆ స్థానాన్ని ఓసి మహిళకు కేటాయించటం రాజ్యాంగ విరుద్ధమని, ఎస్టి వర్గాలు అంటే చులకన భావన ఉన్న కారణంగానే ఈ రకంగా జరిగిందని దుయ్యబట్టారు.కూటమి ప్రభుత్వంలో పని చేస్తున్న కేంద్ర మంత్రి పక్కన గాని,ఎమ్మెల్యే పక్కన గాని,స్థానిక కూటమి నాయకులు లేదా అధికారుల పక్కన ఒక ఎస్టి మహిళ కూర్చోటానికి అర్హురాలు కాదన్న ఉద్దేశంతో, వారు ఈ దుర్మార్గానికి ఒడిగట్టారని అన్నారు.గత ప్రభుత్వంలో పాలకొల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి శ్రీకారం చుట్టిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం భీమవరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టీ మహిళకు కేటాయించి వెంటనే ఓసి మహిళకు ఖరారు చేసి ఎస్టి వర్గాలను అవమానపరిచారని ఆయన మండిపడ్డారు.రానున్న కాలంలో జిల్లాకలెక్టర్ ఈ విషయంపై సరైన నిర్ణయం తీసుకొని న్యాయం చేయకపోతే జిల్లా స్థాయిలో వామపక్షాలు,ప్రజా సంఘాల మద్దతుతో ఉద్యమం చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాల వెంకటేశ్వరరావు, కారంపూడి అనంత నాగు,నల్లగుంట ఏసు ,బండి రాంబాబు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి : రాష్ట్ర చైర్మన్ కొల్లు పెద్దిరాజు



**నర్సాపురం,మేజర్న్యూస్ :** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పనిచేస్తున్నట్లు రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమఖ్య చైర్మన్ కొల్లు. పెద్దిరాజు తెలిపారు.

సోమవారం మత్స్యకారులు జీవనం సాగిస్తున్న పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మత్స్యకారుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కన్వీనర్ కొప్పాడ. రవీంద్ర నాథ్ ఠాగూర్,మాజీ కౌన్సిలర్ తిరుమాని. శశి దేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు, యూనిట్ ఇంచార్జ్ కొలచన. పద్మ, 19వ బూత్ కన్వీనర్ నాట్ర. నరేష్ కుమార్,16 వ బూత్ కన్వీనర్ కొప్పాడ. సత్యనారాయణ,19 వ బూత్ కో –కన్వీనర్ కత్తుల. వంశీ,16వ బూత్ కో –కన్వినర్ తాడి. భువన, 4 వ వార్డు ప్రెసిడెంట్ మోకా. ఏడుకొండలు, ప్రధానకార్యదర్శి. తిరుమాని. ఏడుకొండలు, బస్వాని నాగమణి, బుంగా. రమేష్, కత్తుల. శ్రీనివాస్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్ జోన్ చైర్మెన్ అప్పన బదరి,రీజినల్ ఛైర్మెన్ వీ.శ్యామల ఆదివారం పట్టణంలో పర్యటించారు.

వీరి పర్యటన సందర్భంగా స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జగన్నాథ స్వామి గోశాలలో గోవులకు గ్రాసం, గుడిలో చెత్త డబ్బాలు అందజేశారు. ఎంబర్ మన్నార్ స్వామి ఆలయం కోవెలలో 2 సిమెంట్ బెంచిలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ నూలి శ్రీనివాస్,సెక్రటరీ కె.బాబ్జీ,ట్రెజరర్ కె,బాలకృష్ణ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి : రూ.27,630 నగదు స్వాధీనం



**పెదపాడు,మేజర్ న్యూస్ :** నూజివీడు డిఎస్పి కె వివి ఎన్ వి ప్రసాద్, పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ ఆదేశాలపై పెదపాడు ఎస్ఐ కట్ట శారదా వారి సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు సోమవారం గోగుంట గ్రామంలో పేకాట శిబిరంపై దాడులు చేశారు.10 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.27,630 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక వనరులకు ఇబ్బందులు కలగజేసే జోధాల పట్ల ప్రజల దూరంగా ఉండాలని పేకాట కోడిపందాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇటువంటి పేకాట కోడిపందాలు జూద గృహాలు నిర్వహించే వారి సమాచారాన్ని ఫోన్ నెంబర్ 9440796637కు అందించాలని, అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## అధిక పన్నులు వసూలు చేస్తే చర్యలు

**– చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ**



**నరసాపురం, మేజర్ న్యూస్ :** కరోనా ఏర్పడిన అనంతరం పట్టణంలోని వ్యాపారాలు బాగా తగ్గిపోయాయని, వ్యాపారస్తుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ మొత్తానికి బహిరంగ మార్కెట్ పాటను ఖరారు చేశామని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవేంకటరమణ అన్నారు. ఇప్పటి వరకు 9 సార్లు బహిరంగ వేలం పాటను వివిధ కారణాలు వల్ల వాయిదా వేయడం జరిగిందని, 10 వ సారి రూ 38 లక్షలకు పాటను కౌన్సిల్ ఆమోదం మేరకు ఖరారు చేశామన్నారు. మున్సిపాలిటీకి నష్టం ఏర్పడినప్పటికీ పట్టణ వ్యాపారుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేందుకు పాట ఖరారు చేసామన్నారు.గెజిట్ ప్రకారం రోజువారి మార్కెట్ వసూళ్లు చేయాలని, ప్రతి వ్యాపారస్తుడు రసీదు తీసుకుని డబ్బులు చెల్లించాలని చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ తెలిపారు. అధికంగా వసూలు చేస్తే వెంటనే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని పాటదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## ఆ ధైర్య పడవద్దు : మాజీ మంత్రి పీతల సుజాత



**చింతలపూడి,మేజర్న్యూస్:** చింతలపూడి మండలం ప్రగడవరం టీడీపీ నాయకులు మానేపల్లి రాజారావు కుమారుడుకి మానేపల్లి కిషోర్కీ ఈ మధ్య శస్త్రచికిత్స విజయవాడలోని మణిపాల్ ఆసుపత్రిలో జరిగింది. అతడిని వారి కుటుంబా సభ్యులను కలిసి మాజీ మంత్రి పీతల సుజాత ధైర్యంగా ఉండవలసిందిగా కోరారు.ఎలాంటి ఆపద ఎదురైనా కార్యకర్తకు అండగా తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు.

## భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి ఆషాడం సారె





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** శ్రీ కనకదుర్గ అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో ఆషాడంసారె సమర్పించుకున్నారు.

ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో శ్రీ సుభద్ర బలరామ సహిత శ్రీ జగన్నాథస్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం వడాలి గ్రామంలో కొలువైయున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వరకు శక్తి వేషధారణలతో,కనక తప్పెట్లతో మహిళలు బోనాలతో ర్యాలీగా వచ్చి మంగళ హారతులతో అమ్మవారికి ఆషాడంసారె సమర్పించి విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు ,నక్క అప్పారావు,పల్లి శ్రీధర్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు వీర ఇక లేరు






**పాలకొల్లు, మేజర్ న్యూస్:** సీనియర్ పాత్రికేయుడు వీరా సత్యనారాయణ (94) వారం రోజులుగా అస్వస్థతతో ఆదివారం రాత్రి మృతి చెందారు,ఇటీవల ఆయన భార్య మరణించింది, ఏలూరు టైమ్స్ పత్రికలో సుదీర్ఘ కాలం ఈయన పత్రిక సేవలను అందించారు, భౌతికకాయాన్ని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సందర్శించి నివాళులర్పించారు, చలనచిత్ర రంగం మూకీ చిత్రాలకు థియేటర్లలో డబ్బింగ్ వాయిస్ ఇచ్చేవారని పలువురు పెద్దలు చెప్పారు,

ఈయన మృతికి సంతాపంగా పాలకొల్లు ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరయ్యి నివాళులు అర్పించారు, వారిలో కాగిత సూర్యనారాయణ,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విన్నకోట వెంకటరమణ, కోశాధికారి తోట రాంబాబు,ఐజేయూ సభ్యులు ముత్యాల శ్రీనివాస్, గోపరాజు సత్యనారాయణ, మండెల అప్పలరాజు నివాళులర్పించారు,

## అభయాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే రోషన్ ప్రత్యేక పూజలు



**లింగపాలెం,మేజర్న్యూస్:** లింగపాలెం మండలం రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో మెట్ట గొల్లగూడెం గ్రామంలో వెలసి ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ సమర్పించారు. సంవత్సర కాలంలో మరోసారి స్వామివారిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి పూజలు సమర్పించి ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలందరు సురక్షితంగా ఉండాలని అభ్యాంజనేయ స్వామిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ముసునూరి రాము, మండల రైతు సంఘ అధ్యక్షులు బొల్లిన పుల్లారావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఊబిళ్ళ నేని శేషగిరిరావు, ములగలంపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ యుగంటి సుధీర్ బాబు,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పిఎం జన్ మన్ ద్వారా మారుమూల గిరిజన ఆవాసాల అభివృద్ధి

## – అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి




**ఏలూరు,మేజర్ న్యూస్ :** గిరిజనుల అభివృద్ధికి కొరకు నిర్దేశించిన మారుమూల గిరిజన ఆవాసాల అభివృద్ధి (పి.ఎం.పి.వి.టి.జి.) పథకం కింద మంజూరైన పనులను ఆగష్టు, 15వ తేదీలోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి జన్ మన్,దార్తి ఆభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ పథకాల పనుల ప్రగతి పై ఐ.టిడి.ఏ.,ఆర్ అండ్ బి., పంచాయతీరాజ్,హౌసింగ్ , బిఎస్ఎన్ ఎల్.,గిరిజన సంక్షేమం,ఆర్ డబ్ల్యూ ఎస్.,విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల జిల్లా అధికారులతో సోమవారం సాయంత్రం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. గిరిజనప్రాంతాలకు మంజూరైనరహదారులు, త్రాగునీటి సౌకర్యాలు,తదితర మౌలిక సదుపాయాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇంటింటికి కుళాయి అందించే కార్యక్రమంలో ప్రతీ ఇంటికి కుళాయి అందించే పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలో మరింత మెరుగైన సమాచార వ్యవస్థను అందించేందుకుగాను అవసరమైన సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటుచేసేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని, టవర్ల ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఐ.టిడిఏ పిఓ రాములు నాయక్,ఆర్. డబ్ల్యూ. ఎస్. ఎస్ఈ త్రినాథ్ బాబు, ఈపిడిసిఎల్ ఎస్ఈ సాల్మన్ రాజుగృహ నిర్మాణశాఖాధికారి సత్యనారాయణ, ఆర్ అండ్ బి., ఐసిడిఎస్.,సమగ్ర శిక్షా అభయాన్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ ఎక్సరే ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్



**లింగపాలెం, మేజర్ న్యూస్:–** లింగపాలెం మండలం రంగాపురంలో నూతనంగా ఏర్పాటుచేసిన మధు డిజిటల్ ఎక్సే లేబ్ ను ప్రారంభించిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగాపురం చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలలో ప్రజలు ఎక్సరే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగాపురం పంచాయతీ సర్పంచ్ ముసునూరి రాము, మండల రైతు సంఘ అధ్యక్షులు బొల్లిన పుల్లారావు,రంగాపురం గ్రామపార్టీ ప్రెసిడెంట్ ఓబిళ్లనేని శేషగిరిరావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు తాడేపల్లి దాసు బాబు,ములుగులంపాడు గ్రామపార్టీ ప్రెసిడెంట్ ఇనుగంటి సుధీర్ బాబు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15,16,17 తేదీలలో గున్నంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** మండలంలోని యమ్ నాగులపల్లి సెక్షన్ పరిధి గున్నంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఆర్ డి ఎస్ ఎస్ పనిలో భాగంగా కొత్త బ్రేకర్స్ నిర్మాణం నిమిత్తం 15,16,17వ తేదీలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొన్నంపల్లి సబ్టేషన్ పరిధిలో అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని ఏ ఈ కేఎం అంబేద్కర్ ప్రకటనలో తెలిపారు. కనుక వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితిచే భగవద్గీత ప్రచారం



భీమవరం,మేజర్ న్యూస్: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" భీమవరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం శివ నారాయణ పురం, బావాయి తిప్ప గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథ ప్రచారం చేశారు. త్రైత సిద్ధాంతఆదికర్త–శ్రీశ్రీశ్రీఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ను గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుంది. త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్నకులమతాల అసమానతలను తొలగించ బడుతుందని, సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవభక్తి పెంపొందించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం కమిటీ అధ్యక్షుడు సభ్యులు ఉదయ్ కుమార్ నాగేశ్వరరావు,వాసుదేవ,రాజు,సత్య నారాయణ,శ్రీకర ,చైతన్య,లోకేష్, హనుమంతరావు దుర్గ, భవాని ,తారకేశ్వరి, లక్ష్మి,యశోద,ప్రసన్న,హర్షిణి ,భానుమతి పాల్గొన్నారు.

# అక్రమ పద్ధతిలో గ్రామసభ : రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** అక్రమ పద్ధతిలో గ్రామసభ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి పార్టీ నాయకులు సోదెం ముక్కయ్య. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధికారులను కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రెడ్డి గణపవరం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభ గిరిజన నేతరులకు లబ్ది చేకూర్చందుకే అని మండిపడ్డారు. వివాదాల్లో ఉన్న భూమిని అమాయకులైన పోలవరం నిర్వాసితులకు కేటాయించి, దళారులు, అధికారులు ప్రజాప్రతినిధులు కోట్లాది రూపాయలు దోచుకోవడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.

ఈ గ్రామ సభ పై విచారణ చేసి అక్రమ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులకు భూ సేకరణ పేరుతో మండలంలోని రెడ్డి గణపవరంలో గ్రామ సభ అని బ్యానర్ కట్టారని తెలిపారు. భూమి సేకరించాలనుకున్న బినామీ గిరిజనేతర రైతులతో రెవిన్యూ అధికారులు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఈ భూముల్లో 30 ఏళ్లుగా గిరిజనులు సాగులో ఉన్నారని తెలియజేశారు. గిరిజనులు వెళ్లి అడిగితే గ్రామసభ కాదని చెబుతున్నారని మంది పడ్డారు. సర్పంచ్ కిగాని వార్డు మెంబర్లకు గానీ ఎవరికి సమాచారం లేదని వారెవరు ఈ సభలో లేరని చెప్పారు.

## రహదారుల పరిస్థితి పై కలెక్టర్‌తో ఎమ్మెల్యే రోషన్ సమీక్ష



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** చింతలపూడి రహదారుల దుస్థితిని మెరుగు పరచలసిందిగా శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్విని కోరారు. ఈ మేరకు కలెక్టర్ ఆర్అండ్‌బి అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. చింతలపూడి – గురుబట్లగూడెం రోడ్ల నిర్మాణ పనులు, ఆగష్టు రెండవవారంలో రు.4 కోట్ల వ్యయంతో,లింగపాలెం – పుప్పాలవారిగూడెం రహదారిని కూడా రు. 1.50 లక్షల వ్యయం తో ,ఏలూరు – జంగారెడ్డిగూడెం రహదారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపటాట్టలని, చింతలపూడి– ఏలూరు,ఏలూరు – జంగారెడ్డిగూడెం రోడ్లు తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టాలని,చింతలపూడి – మేడిశెట్టివారిపాలెం రోడ్ల నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఆడమిల్లిలో రు. 20 లక్షల వ్యయంతో వంతెన కూలిపోయిన కారణంగా డైవర్షన్ పనులను మరో రెండు రోజుల్లో చేపట్టానున్నట్లు కలెక్టర్ వివరించారు. రోడ్ల పరిస్థితులను జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి తెలియజేసి నిధుల మంజూరుకు కృషి చేస్తానని కలెక్టర్ వివరించారు.

# శ్రీ కృష్ణం వందే జగద్గురుమ్



**పెదవేగి మేజర్ న్యూస్ :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం పెదవేగి మండలంలోని అమ్మపాలెం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథ ప్రచారం జరిగింది. త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ను గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుంది. త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాల అసమానతలను తొలగించబడుతుంది. సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవభక్తి పెంపొందించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ అద్యక్షులు, సభ్యుల అరుణ్ కుమార్ సభ్యులు కోటేశ్వర రావు, శ్రీకాంత్, అశోక్, రామాంజనేయులు, మోహన్ కుమార్, వంశీలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమం



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వీర్ల గోవిందన్న దొరబాబు, వీర్ల కృష్ణ, ముప్పిడి రమేష్ ల ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి), పెంటపాడు మండల అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, గంధం సతీష్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలన గురించి తెలుసుకొని, రానున్న కాలంలో ప్రజల ఆశయాలు కోరికలు నెరవేర్చేందుకు ప్రభుత్వం తగిన ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుణ్ణం సుబ్రహ్మణ్యం, ఆరాధ్యుల మంచి బాబు, కడకట్ల శ్రీను, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.